## ప్రతి విద్యార్థి ప్రశ్నించడం అలవర్చుకోవాలి



**మిర్యాలగూడ ఆగస్టు 22:-** ప్రతి విద్యార్థి ప్రశ్నించడం వల్ల అనేక విషయాలను తెలుసుకోవచ్చని ప్రశ్న ఎక్కడైతే ఉంటుందో సమాధానం కూడా అక్కడే ఉంటుందని తెలంగాణ విద్యా వికాస వేదిక నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథం అనే అంశం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంత్ర, తంత్రగాళ్ల పేరుతో వచ్చి పేద ప్రజలను మోసం చేస్తున్న వాటిని నమ్మవద్దన్నారు. సామాజికవేత్త డాక్టర్ జె.రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలని రోజువారి ఆహారంలో ఆకుకూరలు గుడ్డు పప్పు లాంటివి తినడం ద్వారా శరీరానికి కావాల్సిన ప్రోటీన్స్ విటమిన్స్ అందుతాయని ఆపిల్ కన్నా అరటి మేలు చేస్తుందని లడ్డు కన్నా గుడ్డు మరి ఎంతో మంచిదన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి మ్యాజిక్ ద్వారా సైన్స్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత కుర్ర కృష్ణకాంత్ నాయక్, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి, కాంతయ్య, స్వామి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య, మీనా, భవాని, సీమ, నస్రీన్, రేణుక, పేరయ్య పాల్గొన్నారు

## అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌ను సన్మానించిన సిపిఎం నాయకులు

**సిపిఎం జిల్లా కార్యదర్శి,మోకు కనకారెడ్డి**



**జనగామ నవభూమి ప్రతినిధి:** బదిలీపై వెళుతున్న జిల్లారెవెన్యూ అధనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ను సోమవారం సిపిఎం జిల్లానాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసంద ర్భంగా సిపిఎం జిల్లాకార్యదర్శి మోకు.కనకారెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూఅడిషనల్ కలెక్టర్ గా విధులు నిర్వహించిన రోహిత్ సింగ్ జిల్లాలోని ప్రజలకు సమర్థ వంతంగా సేవలందించి సమస్యల పరిష్కారంలో ఆయన ఎంతో కృషి చేసి అందరి మన్ననలను పొ%శీ%ధారని గుర్తుకు చేశారు. ముఖ్యంగా ఐకెపి సెంటర్ల సమస్యలతో పాటు భూసమస్యల పరిష్కారంతో కృషి చేయడం జరిగిందన్నారు. సాధారణవ్యక్తులు ఫోన్ చేసిన వారికి తప్పకుండా సమాధానం చెప్పేవార%శీ%టూ కొని యాడారు. సేవలనుంచి జనగామ ప్రజలపైచెరగనిముద్రవేశారన్నారు జనగామ అభివృద్ధి పాత్రను పోషించడం అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమంలోసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అహల్య బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ఉత్కనూరు ఉపేందర్ బోడా నరేందర్, ఎండి అజారుద్దీన్ పర్వతం నరసింహులు పందిళ్ళ కళ్యాణి,చారి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవ రాత్రులు శాంతియుతంగా జరుపుకోవాలి

**కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

**గణేష్ మండపాల నిర్వాహకులతో ముఖ్య సమావేశం**



**కాటారం,ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ లోని ఐదు మండలాలకు సంబంధించి వినాయక మండపాల నిర్వాహకులతో సోమవారం రోజున కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భండ కాటారం డీఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపు కోవాలని అన్నారు. కాటారం డిఎస్పీ సూర్యనారాయణ కోరారు. గణపతి నవరాత్రుల సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తల గురించి మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,నిమజ్జనం రోజు పోలీసు లకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్ లను పెట్టుకోవద్దని,ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభ యాత్ర ప్రశాంతంగా జరుపు కోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసు కోవాలని,మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,శానిటేషన్ పనులు నిరంతరం కొన సాగాలని సూచించారు. కేబుల్ వైర్ లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం,పేకాట ఆడటం,అసభ్యకర నృత్యాలు చేయడం,అన్య మతస్తులను కించ పరిచే ప్రసంగాలు చేయడం,పాటలు పాడటం నిషేధం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ నాగార్జున రావు,మహాదేవపూర్ సీఐ బి. వెంకటేశ్వర్ రావు,కాటారం ఎస్ఐ లు శ్రీనివాస్, రాజశేఖర్,మహ ముత్తారం ఎస్ఐ మహేందర్ కుమార్,మహాదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది,గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**కాటారం,ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు సోమవారం రోజున కాటారం మండలములో ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాటారం తహశీల్దార్ నాగరాజు కు బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ కాటారం మండల కేంద్రంలో కొత్త బస్సు స్టాండ్ ఏర్పాటు చేయాలని,భూ భారతి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి అని,ఇరిగేషన్ మరియు రెవిన్యూ సంయుక్తంగా సర్వే చెసి తిమ్మన కుంట చెరువు భూమిని కాపాడి కబ్జా దారుల పై కేసులు నమోదు చేయాలని,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్ట్ విడుదల చేయాలని,అలాగే రైతులకు పెండింగ్ బోనస్ డబ్బులు విడుదల చెయ్యాలి అని పేర్కొన్నారు. మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని,చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని,కాటారం ప్రభుత్వ హాస్పిటల్ ను 50 పడకల ఆసుపత్రి గా చేయాలని, కాటారం మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని,కూరగాయల మార్కెట్ ను తక్షణమే నిర్మించాలని కోరుతూ పలు సమస్యల పరిష్కారం కాకుంటే బీజేపీ మండల పార్టీ పక్షాన ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొమ్మన భాస్కర్ రెడ్డి,ఫిల్మ్ సెన్సర్ బోర్డు మెంబెర్ దుర్గం తిరుపతి,జిల్లా నాయకులు జిల్లెల శ్రీశైలం,మండల ప్రధాన కార్యదర్శులు మంత్రి సునీల్,గోగుల రాజేష్,బొంతల రవీందర్ ముదిరాజ్,మండల ఉపాధ్యక్షులు ఇంజమూరి సదానందం,ఎరుకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### చవితి పండుగకు

# మట్టి విగ్రహాల వినాయకులనే పూజిద్దాం

- వివిధరంగులువిషరసాయనాలతో వినాయక ప్రతిమలను వాడవద్దు
- రంగులవిగ్రహాలు.నిమజ్జనంలో జలజీవరాశులకు హాని చేస్తాయి
- సంస్కృతి సాంప్రదాయాలను పర్యావరణ భాగస్వాములవ్వాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్







**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(25)** వినాయక చవితి పండుగ రోజున పూజకు రంగు రంగుల విగ్రహాలుకాకుండా మట్టి ప్రతిమలు మాత్రమే వినియోగిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూభాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) బెన్షా లోమ్ అదనపుకలెక్టర్(స్థానికసంస్థలు)పింకేశ్ కుమార్లతో కలిసి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పూజించిపర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలనే ప్రచార పోస్టర్స్ కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్క రించారు. వినాయకచవితిపండుగ పురస్కరించుకుని పూజకు ఉపయోగించే మట్టి వినాయక ప్రతిమలను కలెక్టర్ చేతుల మీదుగా సాక్షి దినపత్రిక జనగామ స్టాఫ్ రిపోర్టర్ కిరణ్ కు అంద జేసారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగకు మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించి జల కాలుష్య నివారణకు సహకరించా లన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సునీత ఆధ్వర్యంలో సరఫరా చేసిన రెండు వేల మట్టి వినాయక విగ్రహాలను జిల్లా బీసీ సంక్షేమశాఖసహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు. పాలకుర్తిలో 300 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశామని,స్టేషన్ఘన్పూర్లో 500, కలెక్టరేట్ కార్యాలయంలో , జనగామ మున్సిపాలిటీ ద్వారా మిగతా ప్రతిమలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నా మన్నారు. రంగుల వినాయక ప్రతిమలను నిమజ్జనంలో నీటిలో వేయడంతో క్రిమి కీటకాలు చనిపోయే ప్రమాదం ఉన్నందున మట్టి ప్రతిమలను మాత్రమే జల కాలుష్యనివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అంతేగాక గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో మండపాల వద్ద విద్యుత్ వైర్లకు దూరంగా ఉంటూ ఎటువంటి ప్రమాదాలు వాటిల్ల కుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ప్రొఫెసర్ మానస, జిల్లా బిసి సంక్షేమాధికారి రవీందర్, జిల్లాఅధికారులు,సిబ్బంది తది తరులుపాల్గొన్నారు.

## ఘనంగా బీపీ మండల్ యాదవ్ 107వ జయంతి వేడుకలు



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 25:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో,బస్టాండు ఎదురుగా, పాలకుర్తి మండల యాదవ సంఘం నాయకులు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సంఘీ వెంకన్న,యాదవ సంఘం మండల అధ్యక్షులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో,,బిందెశ్వర ప్రసాద్ యాదవ్ మండల్ 107 వ జయంతి సందర్భంగా,ఓబీసి రాష్ట్ర కార్యదర్శి శ్రీ పులి గణేష్ గౌడ్, పాండు కృష్ణ యాదవ్, చిలువేరు కృష్ణమూర్తి యాదవ్ దేవస్థానం మాజీ చైర్మన్,బీపీ మండల్ చిత్రపటానికి పూలదండలతో ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఓబిసి రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్,పాండు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ...ఓబిసి బీసీల చైతన్య ఆదర్శప్రాయుడు సంఘసంస్కర్త, స్వతంత్ర సమరయోధుడు, పార్లమెంటు మాజీ సభ్యుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి,మండల్ కమిషన్ సుపరిచితుడు, వెనుకబడిన తరగతుల కేంద్ర కమిషన్ చైర్మన్, వివరించిన,ఉత్తర బీహార్ రాష్ట్రంలో నీ సహర్స గ్రామంలో అత్యంత ధనికులైన యాదవ జమీందారు కుటుంబంలో జన్మించినాడు భారతదేశంలోని ప్రజలలో సగభాగం ఓ బి సి గా నివేదిక ప్రకారం నివేదించిన, భారత రాజకీయాల్లో ఎక్కువగా ఉన్న బలహీన వర్గాల కోసం పాలనపై తీవ్రమైన చర్చ కొరకు పోరాటం చేసి ఓబీసీల, బీసీల రిజర్వేషన్ల అమలుకు 27% రిజర్వేషన్ల అమలుకు అద్యం పోసిన మహా గొప్ప నాయకుడు, భారతదేశంలో మొట్టమొదటి వ్యక్తి బీపీ మండల్ రిజర్వేషన్లలో స్థానిక సంస్థలలో కులదొరల గడీల పరిపాలనను కూల్చి బడుగుల జీవితాలలో వెలుగులు నింపిన మహానీయుడు బీపీ మండల్ అని మాట్లాడారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు సలేంద్రద్ర శ్రీనివాస్ యాదవ్, ఒర్రె వెంకన్న యాదవ్, బైకాని ఐలేష్ యాదవ్, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ అడుగు డిజిటల్ చీఫ్ ఎడిటర్, కమ్మగాని నాగయ్య గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, ఎండి సలీం మైనార్టీ నాయకులు, లింగయ్య యాదవ్, గుమ్మడి రాజుల సాంబయ్య, కత్తుల బిక్షపతి యాదవ్, సలేంద్ర సంపత్ యాదవ్, పన్నీరు వెంకన్న, నాగయ్య, బెల్లీ యుగంధర్, చిదురాల రాజశేఖర్ నేత, శ్రీకాంత్, రమాకర్, తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదలకు తక్షణమే

# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్
- యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాబు యాదవ్




**భూపాలపల్లి,ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మలహర్ రావు మండలం లోని కొయ్యూరు గ్రామంలోని ఆదివాసి గిరిజన కాలనీ లో సోమవారం రోజున నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ మాట్లాడుతూ కొయ్యూరు గ్రామంలో 60 కుటుంబాలు ఉన్న నిరుపేద ఆదివాసులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నాడు. నిరుపేద లైన ఆదివాసులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని,బడుగు బలహీన వర్గాలు అయినటువంటి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అర్హులైన నిరుపేదలకు అండగా నిలవాలని డిమాండ్ చేశాడు. ఆ కాలనీ వాసులను మందలించగా మాకు ఇప్పటి వరకు ఒక ఇల్లు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు అని పేర్కొన్నాడు. యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారులు నిర్లక్ష్యం మూలంగానే ఈ కాలనీ వెనుకబడి పోతుందని, తక్షణమే సర్వే నిర్వహించి నిరుపేదలకు ఇల్లు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశాడు. ఈ నియోజకవర్గం లో మంత్రిగా ఉన్నటువంటి శ్రీధర్ బాబు తక్షణమే స్పందించి నిరుపేదలకు ఇల్లు వచ్చే విధంగా అధికారులను ఆదేశించాలని కోరాడు. లేని యెడల నిరుపేదలను సమీకరించి ఆందోళనతో పోరాటాలకు సిద్ధం చేస్తామని అన్నారు. ఈ నియోజక వర్గంలో అనేక గ్రామాలలో ఎస్సీ ఎస్టీ దళితులకు బీసీలకు అన్యాయం జరుగుతుందని, ఎవరికి కూడా ఇల్లు వచ్చిన దాకలాలు కాన రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి మండల కార్యదర్శి బుర్రి కుమారస్వామి,ఆదివాసి నాయకులు గొట్టం ఎల్లన్న,సేద మల్లేష్,గొట్టం సమ్మక్క,అరవండి లక్ష్మి, సమ్మయ్య నాయక్ పాల్గొన్నారు.

# లెదర్ పార్కును అభివృద్ధి చేయాలి

- తహశీల్దార్‌కు బిజెపి నాయకులు వినతి

**రామకృష్ణాపూర్-నవభూమి:** లెదర్ పార్కు ను అభివృద్ధి చేయాలని మందమర్రి తహశీల్దార్ కు బిజెపి నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 2009 వ సంవత్సరంలో శంకుస్థాపన చేసినటువంటి లెదర్ పార్క్ ఇప్పటివరకు కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు. 25 ఎకరాల స్థలంలో నిర్మాణం చేసి పదివేల మందికి జీవన ఉపాధిగా ఉండాల్సిన లెదర్ పార్కును అభివృద్ధి చేయక పోవడం వలన ఆ యొక్క స్థలం కబ్జాకు గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు. లెదర్ పార్క్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి స్థానికంగా ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు వాణిజ్య వ్యాపారం చేసుకునేవారు గత 40 సంవత్సరాల నుండి స్థానికంగా జీవనం సాగిస్తున్నారని, సింగరేణిలో గల అన్ని ఏరియాలకు పట్టాలు మంజూరు చేశారు కానీ మందమరి మున్సిపాలిటీలో మాత్రం ఏ ఒక్కరికి పట్టాలు ఇవ్వలేదని అన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే క్యాతనపల్లి మున్సిపాలిటీలో నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలతో పాటు ఇండ్ల పట్టాల కోసం డి డి లు కట్టినటువంటి కార్మికులకు, ప్రజలకు, మిగిలిన ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులందరికీ కూడా 20,000 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేల ప్రభుత్వ దృష్టికి తీసుక వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు ఠాకూర్ ధన్ సింగ్, బీజేపీ మందమర్రి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్,మందమర్రి రూరల్ అధ్యక్షులు జనార్దన్, సీనియర్ నాయకులు అరుముళ్ల పోశం,సంజీవ్ రావు, దివి దీక్షితులు,మల్యాల రాజమల్లు, బంగారి వేణుగోపాల్, రొడ్డ మోహన్, ప్రధాన కార్యదర్శిలు కళాధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గడ్డం రాజేశ్వరరావు గడ్డం సంపత్ వైద్య శ్రీనివాస్ కూన్సత్ సంతోష్ రామ్, రామ్ కిషోర్ పిట్టల రమేష్ ,మేకల మల్లేష్,బద్రి సతీష్ పాల్గొన్నారు.



## అదనపు కలెక్టర్‌గ్గా నూతన బాధ్యతలు స్వీకరించిన బెన్షోమ్

**జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ బెన్స్ లోమ్**



**జనగామ నవభూమి ప్రతినిధి** :జిల్లా(రెవెన్యూ) అదనపు కలెక్టర్‌గా బెన్స్ లోమ్ సోమవారం నూతన బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకేను అందజేశారు.

## నేషనల్ అవార్డు అందుకున్న ఆదర్శ విద్యా సంస్థల కరస్పాండెంట్




**కాటారం,ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు,ప్రిన్సిపాల్ జనగామ కృషిత లు డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డ్‌లను అందుకున్నారు. హైదరాబాదులో నిర్వహించిన ఎడ్యుటెక్ ఎక్స్ పో - 2025 కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా నేషనల్ ప్రిన్సిపాల్ అవార్డ్స్ ను కార్తీక్ రావు, కృషితలకు ప్రధానం చేశారు. అనంతరం ఎడ్యు ఎక్స్ పో కార్యక్రమంలో విద్యా రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలు,ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేషన్ పై శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కార్తీక్ రావు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతంలో గత 36 సంవత్సరాలుగా ఉత్తమ విద్యా సేవలను అందిస్తూ ఎంతోమంది విద్యార్థుల ను ఉన్నత స్థాయిలో నిలిచేలా చేస్తున్న కృషిని గుర్తించి ప్రతిష్టాత్మకమైన సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డు ను అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఆదర్శలో 21 వ సెంచరీ స్కిల్స్, ఆధునిక విద్య విధానాలు,ఉత్తమ విద్యతో పాటు క్రమశిక్షణతో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కరస్పాండెంట్ కార్తీక్ రావు,ప్రిన్సిపాల్ కృషితలు నేషనల్ అవార్డ్స్ అందుకోవడం పట్ల ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యా వేత్తలు హర్షం వ్యక్తం చేసి ఘనంగా సన్మానించారు.


## మండల గ్రామాల రైతులు సాగు నీటిని సద్వినియోగపరుచుకోవాలి

**జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బసుక శివరాజ్ యాదవ్**



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(25)** మండలంలోని గ్రామ రైతులు సాగునీటిని సద్వినియోగ పరచుకోవాలని జనగామ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బసుక.శివరాజ్ యాదవ్ తెలిపారు. బొమ్మకూర్రిజర్వాయర్ నుండి జనగామ మండలంలో ఉన్న గ్రామాలకు కెనాల్ కాల్వల ద్వారా వచ్చే సాగు నీరును వృధా చేయకుండా రైతులతో కలిసి కాల్వలను ఆయన పరిశీలించారు అదేవిధంగా రైతుల%శీ%దరూ సాగు నీరును సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బసుక శివరాజ్ యాదవ్ కోరుతున్నారు ఈసందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, మండలంలో ఉన్న అన్నిగ్రామాలకు కెనాల్ కాల్వలను ఎవరు తెంపవద్దని సాగునీరు వచ్చేవిధంగా అధికారులతో మాట్లాడి కాల్వలతో ప్రతి గ్రామ రైతులకు క్రమక్రమంగా నీటిని వచ్చేవిధంగా నీటిపారుదల శాఖ అధికారులతో కలసి చర్యలను తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఎవ్వరు కూడా నీరును వృధా చేయకుండాచూడాలని రైతులను కోరినారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ,రాజు, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు బనోత్ బన్సి నాయక్, నామాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాజె అనిల్,ఓబుల్ కేశ్వపూర్ మరిగడి గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, పార్శ రాములు సీనియర్నాయకులుతొట్టె.నరేందర్ చిరంజీవి,శ్రీహరి,శ్రీనివాస్ పెద్దులు, యూత్కాంగ్రెస్ నాయకులుబనుక ప్రభాకర్, నికిల్, జయరాం రమేష్ ,శ్రీను,నాయకులు,సోషల్మీడియా నాయకులు కమలాకర్,వివిధ గ్రామాలప్రజలు రైతులు తది తరులు పాల్గొన్నారు..

## రైలు కిందపడి గుర్తు తెలియని వృద్ధుడి మృతి



**రామకృష్ణాపూర్-నవభూమి** రైలు కిందపడి గుర్తుతెలియని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘట మంచిర్యాల నుండి బల్లర్షా వైపు వెళ్లే మార్గం లో చోటుచేసుకుంది. మంచిర్యాల రైల్వే పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సుమారు ఉదయం 10 గంటల సమయంలో విజయవాడ నుండి బల్లర్ష వైపు వెళ్తున్న రప్తి సాగర్ ఎక్స్ప్రెస్ రైలు బండికి మందమర్రి మార్కెట్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి సమీపంలో ఒక వృద్ధుడు వయసు అందాజాగా 60 నుండి 65 సం" రైలు బండికి ఆత్మహత్య చేసుకుని మరణించారు. వృద్ధుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ గది యందు భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా వ్యక్తి సమాచారం తెలిసినచో 9490871784, 8712658596,9948481902, లకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ మంగళవారం 26 | ఆగస్టు | 2025

## సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం

**సిరిసిల్ల ఆగస్టు 25 నవభూమి బ్యూరో:** ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ గెలుపులను అపహాస్యం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బండి సంజయ్ గురించి తప్పుడు ఆరోపణలు చేసి, కులమతాలను ప్రస్తావిస్తూ రాజకీయ లాభాల కోసం కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఖండించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గెలిచిన అసెంబ్లీ స్థానాలు కూడా దొంగ ఓట్లతో గెలిచారా అని ప్రశ్నించారు. ఇకపై మహేష్ కుమార్ గౌడ్ ఇలాంటి అసత్య వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్య విలువలకోసం, తెలంగాణ ప్రజల స్వాభిమానంకోసం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ అబద్ధాలకు ప్రజలు తగిన సమాధానం ఇస్తారని దుమాల శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో మ్యాన రాంప్రసాద్ దాసరి శ్రీనివాస్ కర్నే హరీష ల్యాగల భాగయ్య మోర శ్రీహరి పల్లికొండ నరసయ్య మోర రవి మెరుగు శ్రీనివాస్ కొండ నరేష్ వద్నాల శేఖర్ సిద్ధి దేవరాజ్ వెలిశాల అభినయ్ కొండ ప్రతాప్ ఇంకా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేస్తున్న బ్యాంకు మేనేజర్‌ను వెంటనే విధుల నుండి తొలగించాలి




**మహాముత్తారం ఆగస్టు25 నవభూమి:** మహాముత్తారం మండలంలో సకాలంలో రైతులకు రుణాలు ఇవ్వని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని రైతులు కోరుతున్నారు. వర్షాకాలం ఖరీఫ్ సీజన్ పంటకు రైతులకు రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నుండి ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ మేనేజర్ రైతులను మోసం చేస్తున్నాడు. ఒక్కొక్క రైతు నెల రోజుల నుండి బ్యాంకు చుట్టూ తిరిగినా కూడా తమకు క్రాప్ లోన్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన గంధం రాజేష్ అనే సదరు రైతు తమ నాన్నకు ఆరోగ్యం బాగాలేదని దయచేసి క్రాప్ లోని ఇవ్వమని నెల రోజుల నుండి తిరిగినా పట్టించుకోవడం లేదన్నాడు. ప్రతిరోజు రేపు మాపని మేనేజర్ కాలం గడుపుతున్నాడే కానీ రైతు బాధను అర్థం చేసుకుంట లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కమీషన్లకు కక్కుర్తి పడి రైతులను బ్యాంకు చుట్టూ తిప్పించుకోని డబ్బులు దండుకోవడం ఆయనకు అలవాటైపోయింది అన్నారు. మండలంలో రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న మహాముత్తారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ ను మరియు బ్యాంకు ఉన్నతాధికారులను మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## సామాజిక అభివృద్ధిలో మండలానికి ప్రశాంస పత్రాలు







**మహాముత్తారం ఆగస్టు25 నవభూమి:** మహాముత్తారం మండలంకు నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ (సంపూర్ణత అభయాన్) లో భాగంగా విద్య, వైద్యం ,న్యూట్రిశాన్ , వ్యవసాయం , మౌలిక సదుపాయాలు,సామాజిక అభివృద్ధి లో భాగంగా సిల్వర్ మెడల్ కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా మండల అధికారులు అందుకున్నారు. ఇందులో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాసరావు, డాక్టర్ సందీప్, డాక్టర్ దీప్తి, వ్యవసాయ అధికారి జి అనుష, అంగన్వాడి సూపర్వైజర్లు వీణ, నాగరాణి, ఏపిఎం మాధవి, మండల విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మరియు సంబంధిత శాఖల అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అందరికీ ప్రశంసా పత్రాలతో అందించడం జరిగినది. సమిష్టి కృషితో రాష్ట్రంలో 9 జిల్లాలో 10 మండలంలో పోటీలో మన మండలం నిలవటం చాలా అభినందనీయమని అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టులందరికి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించాలి



**పెన్‌పహాడ్, ప్రతినిధి ఆగస్టు 25( నవభూమి):** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని పెన్‌పహాడ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ధనియాకుల వెంకటేశ్వర్లు అన్నారు . మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా వివిధ దినపత్రికలల్లో పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇల్లులు నిర్మించాలన్నారు. జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించుటకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు ఇచ్చి ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో రిజర్వేషన్ కల్పించి ఉచిత విద్యను అందించాలన్నారు. వివిధ సందర్భాలలో జర్నలిస్టులపై దాడులు దౌర్జన్యాలు రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్నాయని, జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### ప్రశాంత వాతావరణంలో

# గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

- అధికారులు సిబ్బంది విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్
- మండపాల వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలి



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(25)** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో వినాయక చతుర్థి సందర్భంగా ఈనెల 27 నుండి సెప్టెంబర్6వరకు11రోజుల పాటు ఉత్సవాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టేందుకు సమన్వయ సమావేశం నిర్వ హించారు. ఈసమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్లు బెన్హాలోమ్, పింకేష్కుమార్, డిసిపి రాజ మహేంద్రనాయక్లతో కలసి ఉత్సవాల నిర్వహణపై కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలుచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి యుత వాతావరణంలో వినాయక చతుర్థి నిమజ్జనం వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ముందుగా ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి విధులను కేటాయించాలన్నారు. రోడ్లు భవనాలశాఖ అధికారులు బారికేడ్స్ పటిష్టంగా ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవా లన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు పర్యవేక్షణచేయాలని మత్స్యశాఖ ఆధ్వర్యంలోగజఈత గాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈవేడుకలు జరుగుతాయని భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులతో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. నిమజ్జనం చేయు ప్రాంతాల వద్ద పోలీస్ అధికారులు భద్రతను పెంచాలన్నారు. రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు విధులు నిర్వహించి నిమజ్జన ఏర్పాట్లను సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పంచాయతీకార్యదర్శులు,మున్సిపల్, పంచాయతీ శాఖల సిబ్బంది నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్అండ్బి అధికారులు క్రేన్ ఏర్పాటు చేయాలని, ఇద్దరు డ్రైవర్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తడి,పొడి చెత్త సేకరణకు డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు ప్రతిరోజు చెత్త తరలింపు జరగా లన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రథమ చికిత్స కొరకు శిబిరం ఏర్పాటు చేయాలని అంబులెన్సుసిద్ధంచేసుకోవాలని తెలిపారు. నిమజ్జనంరోజున గణేష్ విగ్రహాలను నిమజ్జన ప్రాంతాలకు తరలించే వాహనాల పర్యవేక్షణ చేపట్టాలని ఆప్రాంతంలో లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రూట్ మ్యాప్ను ముందుగా సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాప్లలను మూసివేయాలని మున్సిపల్ అధికారులు గ్రామ పంచాయతీ అధికారులు త్రాగు నీరు సౌకర్యంఏర్పాటు చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ వాహనంతో సిద్ధంగా ఉండాలని, నిమజ్జన ప్రాంతాల వద్ద మత్స్య శాఖ 20 మంది గజఈత గాళ్ళను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ తరపునతగిన బందో బస్తును ఏర్పాటు చేయనున్నట్లు డిసిపి రాజమహేంద్ర నాయక్ తెలిపారు. మండపాల వద్ద సి.సి కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్కోఅధికారులకు తెలియజేసి ఆశాఖ సిబ్బంది ద్వారానే పవర్ వైర్లు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయించాలన్నారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను ఎంసిబిని అమర్చుకోవాలన్నారు. ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడ కుండా ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. మంటపాల వద్ద డీజే సౌండ్లను వినియోగించవద్దని, మండపాల వద్ద భక్తిపాటలు భజనలతో ఆధ్యాత్మికవాతావరణంవెల్లివిరిసే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనాఏదైనా సమస్యతలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలనిప్రతిఒక్కరుసంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయ మానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాలు సహకరించాలని అన్నారు .ఈసమన్వయ సమావేశంలో జనగామ స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్ డిఎస్ వెంకన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొమరయ్య, డిపిఓ.స్వరూప, స్టేషన్ఘన్పూర్ .ఏసిపి భీమ్ శర్మ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్రెడ్డి ఆర్అండ్ బి,ఈఈ స్వరూపరాణి, వైద్యశాఖ అధికారి మల్లికార్జున్ రావు వివిధ శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు అవకాశాలు ఇచ్చేందుకు


# ఏ పార్టీ సిద్ధంగా లేదు: తీన్మార్ మల్లన్న



**నిజామాబాద్, నవభూమి:** బీసీలకు రాజకీయ అవకాశాలు ఇవ్వడానికి ఏ పార్టీ సిద్ధంగా లేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్‌లోని 8 స్థానాల్లో బీసీ అభ్యర్థులను బరిలో దింపుతామని ఆయన ప్రకటించారు. ఆదివారం నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నుంచి నిజామాబాద్ ఎంపీగా గెలుపొందిన కల్వకుంట్ల కవిత.. ఈ జిల్లాకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 25 లక్షల మంది బీసీ జనాభా ఉంటే.. వారిలో ఒక్క బీసీ వర్గానికి చెందిన వారు లేరని గుర్తు చేశారు. అయితే కామారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఉన్న ఏకైక బీసీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అని.. ఆ ఒక్క బీసీ సీటును సైతం వెలమ దొర కేసీఆర్ లాక్కున్నారని మండిపడ్డారు. ఉమ్మడి నిజామాబాద్‌లో ఏ రాజకీయ పార్టీ కూడా బీసీలకు అవకాశం ఇవ్వ లేదన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఓడినా, గెలిచినా ఏడు సార్లు ఆయనకు అవకాశం ఇచ్చిందన్నారు. అయినా అక్కడ ఓసీ జనాభా ఎంత అంటూ ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బీసీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ప్రతి ఎన్నికల్లో అసెంబ్లీ స్థానం మారుస్తూ ఆయనకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర కుల గణనలో ఓసీ జనాభా 15 శాతం అని తేలిందని.. సీఎం రేవంత్ రెడ్డి ఆ 15 శాతం తీసుకొని పక్కకు జరుగు అంటూ తీన్మార్ మల్లన్న వ్యంగ్యంగా అన్నారు. తమకు 42 శాతం కాదు 60 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కేబినెట్‌లో బీసీలకు 9 మంత్రి స్థానాలు కేటాయించాలని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. రాష్ట్రంలో బీసీ చర్చ జరుగుతోందన్నారు. జయశంకర్ కన్న కలలు.. బీసీల తెలంగాణ కోసం బీసీ జేఏసీ యుద్ధం చేస్తుందని తెలిపారు. బీసీ 42 శాతం రిజర్వేషన్ల విషయంలో తప్పించుకునే ప్రయత్నాన్ని చేస్తున్నాయంటూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నిప్పులు చెరిగారు. నిజామాబాద్ జిల్లా అగ్రవర్ణల నుంచి విముక్తి కోసం బీసీ జేఏసీ ఉద్యమిస్తుందంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు.

### ప్రభుత్వ ఆస్పత్రులపై

# ప్రజలకు నమ్మకం కల్పించాలి



**యాదగిరిగుట్ట నవభూమి:** ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించి మాట్లాడారు. యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడిని దర్శించుకునే భక్తులు, స్థానిక ప్రజలకు ఇబ్బందుల్లేకుండా పీహెచ్‌సీకి మరో మెడికల్ ఆఫీసర్‌ను నియమించడానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, సన్నబియ్యం, రైతు భరోసా, రుణమాఫీ, గృహలక్ష్మీ, మహాలక్ష్మీ పథకాలను అమలుచేస్తూ ప్రజల హృదయాల్లో నిలిచిపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ చైర్‌పర్సన్ అయినా ల చైతన్యరెడ్డి, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురా లు నీలం పద్మవెంకటస్వామి, డీఎంహెచ్‌వో మనోహర్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, బందారపు భిక్షపతిగౌడ్, యాదగిరిగుట్ట మాజీ కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణిభరత్‌గౌడ్, ముక్కెర్ల మల్లేష్, ఎరుకల హేమేందర్‌గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు. ప్రజాపాలనలో మండల అభివృద్ధి విషయంపై భువనగిరి ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి స్థానిక నాయకులను అడిగితెలుసుకున్నారు. ఆదివారం గుండాల మండల పర్యటనకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి వెళ్తూ ఆత్మకూరులో కాసేపు ఆగారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయని అడిగారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కె.అనంతరెడ్డి ఎం.సిద్ధులు జి.శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 24గంటల వైద్య సదుపాయం కల్పిస్తాం గుండాల: గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24గంటల వైద్య సదుపాయాన్ని కల్పిస్తామని ప్రభుత్వ విప్ బీర్లఅయిలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. గుండాల మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ద్యాప కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం పాల్గొన్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి బొమ్మలరామారం: గ్రామీణ ప్రాంత అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలని బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని కంచలతండాలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రజల సంక్షేమం దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, భువనగిరి మార్కెట్ వైస్‌చైర్మన్ వైసు రాజేషపైలెట్, పార్టీ మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాముల నాయక్, మాజీ జడ్పీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీహరినాయక్, ఏరువ హేమంత్‌రెడ్డి, మైలారం ఈశ్వర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సునీత నాయక్, దేవస్థాన కమిటీ చైర్మన్ పండుగ రాజు పాల్గొన్నారు.

## గృహిణి అదృశ్యం



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 25:-** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన రావు పద్మ, భర్త వేణుగోపాల్ రెడ్డి, గృహిణి ఇంట్లో నుండి ఎవరికి తెలియకుండా ఈ నెల 23న వెళ్లిపోయినట్టు ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ సి హెచ్ మోతీరాం తెలిపారు. తను ఇంట్లో నుంచి వెళ్ళినప్పుడు ఎరుపు రంగు చీర ధరించినది, ఎత్తు సుమారు 5'6" అడుగులు, తను ఎరుపు రంగులో ఉంటుందని తెలిపారు. మిర్యాలగూడ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సదరు మహిళ గురించి ఏమైనా ఆచూకీ తెలిసి ఉంటే మిర్యాలగూడ ఇన్స్పెక్టర్ మోతీరాం 871 26 70149,ఎస్ఐ సైదిరెడ్డి 9014555290 ఫిర్యాది కందిమల్ల లక్ష్మమ్మ నంబర్లకు 8686304024 తెలపాలన్నారు.

## టిఎల్ఎం మేళకు అపూర్వ స్పందన




**నేరేడుచర్ల ఆగస్టు25 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు నేరేడుచర్ల మండల స్థాయి టిఎల్ఎం మేళాను (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్)తాసిల్దార్ ఎస్ సైదులు పురపాలిక కమిషనర్ ఏ అశోక్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతిగదిలో ప్రభావవంతమైన బోధనకు బోధనోపకరణాలు ఎంతో దోహదపడతాయని అభ్యసన సామర్థ్యాలను విద్యార్థులు సులభంగా సాధిస్తారని అన్నారు మండల స్థాయి నుండి పదింటిని సెలక్షన్ చేసి జిల్లాస్థాయి మేళాకు పంపుతున్నట్లు మండల విద్యాధికారి పి సత్యనారాయణరెడ్డి తెలిపారు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సహకారంతో ఎంపికైన 10 మందికి మొమెంటో, ప్రశంసా పత్రం అందిస్తున్నట్లు ఈ సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో నేరేడుచర్ల, పెంచికల్ దిన్నె కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు బి మధు ఎల్ శ్రీనివాసరావు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి



**నేరేడుచర్ల ఆగస్టు25 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సెప్టెంబర్ 1, 2004 నుండి వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన విధానాన్ని రద్దు చేయాలని టీటీసీఈఏ రాష్ట్ర అధ్యక్షులు మంకెన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. పెన్షన్ ఉద్యోగి హక్కు అని బిక్ష కాదని పేర్కొన్నారు. సి.పి.ఎస్ ఏర్పాటు ద్వారా ఉద్యోగులకు సామాజిక భద్రత లోపించిందన్నారు. ఉద్యోగులకు ఆశనిపాతంగా మారిన గత ప్రభుత్వం జారీ చేసిన జీవోనెం. 28 ను రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సి పి ఎస్ ఈ లో మార్పులు సూచించడాని కి మార్చి 2023 కేంద్ర ఆర్థిక కార్యదర్శి టీ.వీ సోమనాథన్ కమిటీని నియమించిందన్నారు. దీని సిఫారసుల మేరకు యునైటెడ్ పెన్షన్ స్కీం (యు పి ఎస్)ను 2024 ఆగష్టు 24న కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన అన్నారు కార్పొరేట్ కుట్ర దాగి ఉన్న యు.పి.ఎస్ విధానం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోసల ఆర్థిక భద్రతకు గొడ్డలి పెట్టు లాంటిద్నారు, ప్రతి నెల రాష్ట్రం నండి సీపీఎస్ కాంట్రిబ్యూషన్ రూ. 600 కోట్లు షేర్ మార్కెట్రకు ఎన్.పి.ఎఫ్ (ఎన్ పి ఎస్) ట్రస్ట్ ద్వారా తరలిపోతున్నాయన్నారు. రాష్ట్రం నుండి వసూలు చసిన రూ. 10.5 లక్షల కోట్లు కార్యోరట్ చేతుల్లోకి వేళు మన్నాయన్నారు. దేశంలో పశ్చిగుచెంగాల్, త్రిపురలలో సి పి ఎస్ విధానం లేదని, గతంలో కాంగ్రెస్ పాలనలో ఉన్న రాజస్థాన్, చతిస్గడ్ జార?ండ్ హిమాచల్ ప్రదేశ్ లలో సి పీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల మేనిపేస్టొ లో హామీ ఇచ్చినందున తెలంగాణలో కూడా పాత పెన్షన్ విధానాన్ని అమలు చయాలన్నారు. సెప్టెంబర్ 1 న దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎక్కడికక్కడ నిరసన వ్యక్తం చేసి పెన్షన్ విద్రోహదినంగా పాటించాలన్నారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 25:-** మిర్యాలగూడ మండలంలో యూరియా కోసం రైతులు పలు పిఏసిఎస్ ల వద్ద బారులు తీరిన విషయం తెలిసిన వెంటనే నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ స్పందించి అందుబాటులో ఉన్న యూరియాను రైతుల అవసరాన్ని బట్టి అందించాలని, పర్యవేక్షించాలని మిర్యాలగూడ డిప్యూటీ తహసిల్దార్ రజనీకాంత్ ను ఆదేశించారు. మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, తుంగపాడు, తడకమళ్ళ, బి.అన్నారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో యూరియా విక్రయాలను డిప్యూటీ తహసిల్దార్ రజనీకాంత్ వెంటనే సందర్శించి అందుబాటులో ఉన్న 20 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేయించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రైతులకు కావలసిన యూరియాను సరఫరా చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని, రైతులను న్యాయం చేయాలని రైతు సంఘ నాయకులు కోరుతున్నారు. ఒకొక్క సంఘానికి మరో 390 మెట్రిక్ టన్నుల మేర యూరియా మంజూరు చేస్తే ఇబ్బందులు తప్పుతాయని అధికారులతో చెప్పారు. దీంతో అధికార యంత్రంగం సమాయాత్తమవుతున్నది.





## ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం

**జనగామ నవభూమి ప్రతినిధి:** ప్రజల సమస్యలను త్వరితగతిన పూర్తిచేస్తామనిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వెల్లడించారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలోఅదనపు కలెక్టర్లు(రెవెన్యూ) బెన్షా లోమ్ (స్థానికసంస్థలు)పింకేష్కుమార్లతో కలసి74దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. స్టేషన్ఘన్పూర్ మండలం నమిలికొండ గ్రామానికి చెందిన పులి.వనమ్మ భర్త యాకయ్య చనిపోయాడని వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తును అందించింది. చిల్పూర్ మండలం ఫత్తేపురం గ్రామానికి చెందిన భీమ గోని రాజయ్య దరఖాస్తును అందిస్తూ ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నానని భార్య అకస్మాత్తుగా పాము కరిచి చనిపోయిందని కుమారుడైన వెంకటేష్ ను చూసుకునేందుకు ఇంటిదగ్గర చేదోడు వాదోడుగా ఎవరూలేరని,8వతరగతి వరకు చదువుకొని ఉన్నందున 9వ తరగతిలో సోషల్వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరారు. జనగామ మున్సిపల్ పరిధిలోనిబీరప్పగడ్డ23వవార్డుకు చెందిన మెరుగు.ప్రవంతిదరఖాస్తు అందిస్తూ, ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నర్మెట్ట మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ఫ్లడ్ డ్రైనేజీ స్కీం క్రింద మార్చి -2025లో చేపట్టి పూర్తి చేశామని నిధులు మంజూరు చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి రాధిక దరఖాస్తు అందించారు. ఈసందర్భంగా దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి సమగ్రంగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈగ్రీవెన్స్ డేలో జనగామ స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్,డిఎస్ వెంకన్న,డిప్యూటీ కలెక్టర్ కొమరయ్య, కలెక్టరేట్ ఏవో.శ్రీకాంత్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను డీజేలు పెడితే వారిపై చట్టప్రకారం చర్య




**నేరేడుచర్ల ఆగస్టు25 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల పట్టణ మరియు మండల డీజే నిర్వాహకుల యజమానులకు తెలియజేయునది. అన్ని ఉత్సవాలలో సందర్భముగా శాంతి భద్రతలను ధృష్టి లో పెట్టుకొని ప్రభుత్వం నుండి మరియు పై అధికారుల నుండి ఉత్సవాలలో డీజే లు పెట్టకూడదని ఉత్తర్వులు ఉన్నాయి. గతంలో డీజే యొక్క యజమానులందరిని తహశీల్దార్ గారి ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది కొందరు డీజే యజమానులు గణేష్ ఉత్సవాలకు డీజే పెడతామని అడ్వాన్సు తీసుకున్నట్లుగా మా దృష్టికి వచ్చింది, కనుక ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి గణేష్ ఉత్సవాలను డీజే లు పెడితే వారిపై చట్టప్రకారం చర్య తీసుకోవడంతో పాటు, తాహసీల్దార్ నేరేడుచర్ల గారి ముందు హాజరు పరిచి బైండ్ డౌన్ చేయబడును. కనుక అందరూ డీజే యజమానులు పోలీసు వారికి సహకరించాలని కోరుచున్నాము.ఎ రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలియజేశారు

## అంగన్వాడి కేంద్రం సేవలు అందరికీ అందుబాటులో ఉండాలి





**నేరేడుచర్ల ఆగస్టు25 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం 5 వ అంగన్వాడి కేంద్రాన్ని ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్.వెంకటలక్ష్మి మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి గారు సందర్శించడం జరిగింది. గర్భవతులు ,బాలింతలు తల్లులతో సమావేశం ఏర్పాటు చేసి సెంటరు పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. గుడ్లు,ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం సేవలు అందరికీ ప్రతినెల అందుతున్నాయని సక్రమంగా నడుస్తుందని లబ్ధిదారులు తెలియజేశారు. గర్భవతులు ,బాలింతలు తల్లులు సూపర్వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి హాజరైనారు

## ఎనఎఫ్బిఎస్ కింద 91 దరఖాస్తులు

### డిప్యూటీ తహసీల్దార్ రజినీకాంత్




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 25:-** మిర్యాలగూడ మండలం, పట్టణంకు చెందిన సుమారు 91 మంది నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం (ఎన్ఎఫ్బిఎస్) దరఖాస్తు చేసుకున్నారని మిర్యాలగూడ డిప్యూటీ తహసిల్దార్ కె.రజినీకాంత్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, అదనపు కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఆదేశాల మేరకు పథకం కింద మిర్యాలగూడ పట్టణం నుండి 52, మండలం నుండి 39 మొత్తం దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు టి. రామకృష్ణ, కృష్ణయ్య, జూనియర్ అసిస్టెంట్ మృదుల, ఎపిఎం జహీరుద్దీన్ లు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రం పూజా కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్



**రామగిరి, ఆగస్టు 25 నవభూమి న్యూస్:** రామగిరి మండలం నాగేపల్లిలో సీనియర్ పాత్రికేయుడు పొన్నం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాణి ఆన్లైన్ సర్వీస్ (మీ సేవ) కేంద్రం పూజా కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ సమయానుకూలంగా ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు ఎల్లే రామ్మూర్తి, పొన్న మధు గౌడ్, తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు, బుద్దార్తి బుచ్చన్న, ఓసిపి 2 డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్ గౌడ్, ఏఐటీయుసీ సెంట్రల్ కార్యదర్శి జూపాక రామ్ చందర్, నాయకులు అరెల్లి కొమురయ్య గౌడ్, బండారి సదానందం, గొట్టేముక్కుల మల్లేష్, పొన్నం తిరుపతి, గాజుల తిరుపతి, తాళ్లపల్లి చంద్రయ్య, ఎండి ముజీబ్, అబ్రహార్, ఆర్ఎంపి, పిఎంపీల సంఘం మండల అధ్యక్షుడు బొద్దుల జగన్, ఓల్లాల మల్లేష్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# రైతులకు తక్షణమే యూరియా అందించాలి




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 25:-** రైతులకు తక్షణమే యూరియా అందించి పంట పొలాలను కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా సోమవారం స్థానిక ఏ ఓ కార్యాలయం, రైతువేదిక ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్రం కేవలం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందించిందన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, పంటలు సాగు చేసుకొని రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారన్నారు. నెల రోజులుగా సొసైటీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న యూరియా దొరకటం లేదన్నారు. ఇప్పటికే పంట ఏపుగా పెరుగుతుందని ఇలాంటి సమయంలో యూరియా చల్లకపోతే పంట నష్ట పోయే అవకాశం ఉన్నదని దాని ఫలితంగా పంట దిగుబడి తగ్గుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు దఫాలుగా యూరియా చల్లాల్సిండిగా యూరియా కొరత కారణంగా ఒకసారి కూడా చల్లలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్రానికి కేటాయించిన యూరియాను తెప్పించడంలో బిజెపి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న యూరియా కొరత తీరలేదని విమర్శించారు. సకాలంలో రైతులకు యూరియా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం యూరియా పంపిన విషయంలో సాకులు చెప్పి తప్పించుకుంటుందని, ఇలాంటి విషయాల్లో కూడా మత రాజకీయం చేస్తుందని ధ్వజమెత్తారు. రైతులుగా అవసరమైన యూరియాను అందించేందుకు కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి అవసరమైన ఏరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. వచ్చిన యూరియా రైతులకు ఇబ్బందులు పెట్టకుండా అందించాలని సూచించారు. యూరియా కొరత నివారించకపోతే భవిష్యత్తులో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్, పట్టణ వన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఊర్మిళ, అరుణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్రెడ్డి, గోవర్ధనా, కందుకూరి రమేష్, చౌగాని వెంకన్న, కృష్ణయ్య ఏసు, పులమ్మ, రాజ్యం, కరీం, లతీఫ్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రగతిలో నడిపించిన రోహిత్ సింగ్ పాత్ర ఎనలేనిది









**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(25)** జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడంలోఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ కృషి మరువక ఎనలేనిదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రశంసించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశపు హాల్లో బదిలీపై వెళుతున్న రోహిత్సింగ్కుఆత్మీయ వీడ్కోలతో పాటు నూతనంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమితులైన బెన్షా లోమ్ కు అభినందన సభను టి.ఎన్.జి.ఓ. ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వ హించారు. అదనపు కలెక్టర్ గా పనిచేసి హైదరాబాద్లోని సివిల్ సప్లై శాఖకు బదిలీపైవెళ్తున్నందున రోహిత్ సింగ్ సేవలను కలెక్టర్ ఈసందర్భంగా గుర్తు చేస్తూ కొని యాడారు. జిల్లాలో ఎన్నికలను సమర్ధవంతంగానిర్వహించడంలో రోహిత్ సింగ్ పాత్ర కీరోల్గా కలెక్టర్ ప్రశంసించారు. ఉద్యోగులను ఒక్కతాటిపై నడిపించడంలో ఊహించిన దానికంటే ఎక్కువ సేవలు తీసుకోవడం జరిగిందని, సివిల్ సప్లైస్ శాఖను చాలంజ్గా తీసుకొని రైతులకు, ప్రజలకు మరింత దగ్గరయ్యారన్నారు. అదే విధమైన పాలనను నూతన బాధ్యతలుస్వీకరించినబెన్షాలోమ్ అందించాలని ఆకాంక్షించారు. రైస్మిల్లర్లు పాల్గొని అభివందనలు తెలుపుతూ. రోహిత్ సింగ్ బదిలీ ఒకవైపు బాధాకరమైన సివిల్ సప్లైస్ శాఖకు వెళ్లడం గర్వంగా ఉందన్నారు. బదిలీపై సివిల్ సప్లైస్ అదనపుసంచాలకులుగావెళ్తున్నరోహిత్ సింగ్ మాట్లాడుతూ, చైతన్య వంతమైన జనగామ జిల్లాలోపనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరి సహకారం మరువలేనిదన్నారు. ఈసందర్భంగా రోహిత్ సింగ్ను శాలువాలతో,మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో ఆర్డీఓ గోపిరామ్, జిల్లా అధికారులు,టిజిఓ., టిఎన్జిఓ. అధ్యక్షులు,సెక్రెటరీలు,రైస్మిల్లర్స్, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మద్యం టెండర్లకు వేళాయె..



**చింతలమానేపల్లి, నవభూమి,:** 2025-27 కొత్త మద్యం పాలసీని.. అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. ఏ-4 లిక్కర్ షాపుల జారీకి ప్రభుత్వం ప్రత్యేకంగా గెజిట్ విడుదల చేసింది. దీంతో వైన్షాపుల టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇదివరకే కొనసాగుతున్న 2023-25 మద్యం పాలసీ నవంబరు 30, 2025తో ముగిసిపోనుంది. ఈలోపు ధరఖాస్తులు, టెండర్లు, లక్కీ డ్రా ప్రక్రియను పూర్తిచేసేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధం అవుతున్నారు. జిల్లాలో మొత్తం 32 మద్యం షాపులుండగా.. ఇందులో 28 మైదాన ప్రాంతాల్లో, నాలుగు ఏజెన్సీ పరిధిలో ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. జిల్లాలో ఈసారి కూడా లిక్కర్ వ్యాపారులు మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. కొంతమంది వ్యాపారులు సిండికేట్గా ఏర్పడి ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఒక వ్యక్తి ఎన్ని మద్యం షాపులకైనా దరఖాస్తు చేసుకునేలా వెసులుబాటు ఉంటుంది. త్వరలోనే దరఖాస్తుల ప్రక్రియతో పాటు టెండర్లు, లక్కీడ్రా నిర్వహించేందుకు తేదీలను ఖరారు చేసే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. దరఖాస్తు ఫీజు రూ. మూడు లక్షలు..2025-27 మద్యం పాలసీలో భాగంగా టెండర్ల దరఖాస్తు ఫీజును మూడు లక్షల రూపాయలకు పెంచుతూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో 2023-25 మద్యం పాలసీలో లైసెన్సు ఫీజుగా రెండు లక్షల రూపాయలను వసూలు చేశారు. ఈ సారి మరో లక్ష రూపాయలను పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అలాగే జనాభా ప్రాతిపదికన లైసెన్సు ఫీజును నిర్ణయించారు. ఐదు వేల జనాభా వరకు 50 లక్షల రూపాయలు, ఐదు వేల నుంచి 50 వేల జనాభా ఉన్న షాపులకు 55లక్షల రూపాయలు, 50 వేల నుంచి లక్ష వరకు 60లక్షల రూపాయలు, లక్ష నుంచి ఐదు లక్షల జనాభా వరకు 65లక్షల రూపాయలు, ఐదు లక్షల నుంచి 20లక్షల జనాభా వరకు 85 లక్షల రూపాయలు, 20 లక్షలకు పైబడిన జనాభా ఉన్న మద్యం షాపులకు కోటి పది లక్షల రూపాయలను లైసెన్సు ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. అయితే దరఖాస్తు చేసుకునేందుకు 21 ఏళ్లు నిండిన వారు మాత్రమే అర్హులని అధికారులు చెబుతున్నారు. నవంబరు 30 వరకు చివరి గడువు..ఇప్పటికే మద్యం దుకాణాలను దక్కించుకున్న వ్యాపారులకు నవంబరు 30, 2025ను చివరి గడువుగా విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లోగా టెండర్, లక్కీ డ్రా ప్రక్రియను పూర్తి చేసి కొత్తగా ఏ-4 మద్యం దుకాణాలను దక్కించుకున్న వారికి లైసెన్సులు జారీ చేస్తారు. తర్వాత డిసెంబరు 1 నుంచి మద్యం విక్రయాలను అనుమతిస్తారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా ముందస్తుగా నోటిఫికేషన్ జారీ చేయడంతో భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. రిజర్వేషన్లు యథావిధిగా..:గతంలో మాదిరిగానే మద్యం షాపుల రిజర్వేషన్లను యథావిధిగా కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిల్లాలో మొత్తం 32 మద్యం షాపులుండగా నాలుగు షాపులు ఏజెన్సీ ప్రాంతంలో అలాగే 28 షాపులు మైదాన ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు. అయితే ఏజెన్సీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే మద్యం షాపులు పూర్తిగా ఆదివాసులు, గిరిజనులకు కేటాయిస్తుండగా, 28 షాపులు రిజర్వేషన్ల పద్ధతిలో కేటాయిస్తారు. గౌడ కులస్తులకు 15 శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పిస్తారు. దీని ప్రకారం మైదాన ప్రాంతంలోని మద్యం దుకాణాలకు లక్కీడ్రా నిర్వహిస్తారు. రిజర్వేషన్ల దుకాణాలపై బినామీలు కన్నేసి దక్కించుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. చాలా చోట్ల లక్షల రూపాయలు ముట్టజెప్పి లక్కీడ్రాలో గెలుచుకున్న వారి వద్ద బినామీలు లాగేసుకుంటు న్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు..జ్యోతి కిరణ్, జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రభుత్వం ఏ-4 మద్యం దుకాణాల లైసెన్సుల జారీకి గెజిట్ విడుదల చేసింది. దరఖాస్తులు, టెండర్లు, లక్కీడ్రా తేదీలు ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు త్వరలోనే వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది దరఖాస్తు ఫీజు మాత్రం లక్ష రూపాయలు పెంచి మూడు లక్షల రూపాయలుగా నిర్ణయించారు. ఒక్క వ్యక్తి ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ దరఖాస్తుకు మాత్రం మూడు లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

## బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్




**రామకృష్ణాపూర్-నవభూమి:** చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులతో సోమవారం క్యాతనపల్లి లోని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులను ఎల్ ఈడి స్క్రీన్ ద్వారా నాయకులు తిలకించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ పరిపాలన ఏ విధంగా ఉండేది కాంగ్రెస్ 20 నెలల పరిపాలన ఏ విధంగా ఉందని కళ్ళకు అద్దినట్టు చూపించడానికి హైదరాబాద్ నుండి ప్రత్యేక బృందంతో చూపెట్టడంజరిగింది. అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రతి ఒక్క ఎంపీటీసీ,జడ్పీటీసీ పరిధికి ఇంచార్జిల ప్రకటన, ప్రతి ఒక్కరి గెలుపుకోసం అనుసరించాల్సిన విధి విధానాలను సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్,మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్ లు,మాజీ కౌన్సిలర్లు,నియోజకవర్గ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశేట్టి తిరుపతి



**రామగిరి, ఆగస్టు 25 నవభూమి న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దుద్దిళ్ల శ్రీనుబాబు మరియు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని రాజపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు మాటేటి రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి,వారి కుటుంబానికి రూ. 3,000/- ఆర్థిక సాయం చేసిన రాజపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసేట్టి తిరుపతి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కన్నూరి వెంకటి, తోకల రాకేష్,బండి పవన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గణేశ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి




**రామగిరి, ఆగస్టు 25 నవభూమి న్యూస్:** వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాల్లో ఏర్పాటు చేసే వారు తప్పకుండా అనుమతి తీసుకోవాలి అని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఏర్పాటు చేసుకునేవారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహాలకు జియో టాకింగ్ చేయడం జరుగుతుందని నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత ఆయా గణేశ కమిటీల పై ఉందని అన్నారు. గణేష్ మండపాల వద్ద మూడు ముక్కలాట గాని రాత్రిపూట డీజే సౌండ్ గానీ ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలకు ఆజ్యం పోస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ మండపాలకు తప్పనిసరిగా విద్యుత్ శాఖ అధికారులతో అనుమతి తీసుకొని పెట్టాలని అన్నారు. లక్కీ డ్రా లు గాని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ రహీం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ శ్రేణులు

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 25:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన,పాలకుర్తి మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, తండ్రి నల్ల రాంరెడ్డి ఇటీవలే మరణించిగా,బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సోమవారం పరమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలకుర్తి జడ్పిటిసి జెడ్పిఫోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు,ఎఫ్ఎస్సి చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,మాజీ ఎఫ్ ఎస్సి చైర్మన్ కటారి పాపారావు,ఎఫ్ఎస్సి వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కడుదుల కరుణాకర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జరుపుల బాలు నాయక్,మురళీధర్ రావు,గోవర్ధన్ రెడ్డి,కమ్మగాని నాగన్న గౌడ్,బీఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్,చెన్నూర్ మాజీ ఎంపీటీసీ కారుపోతుల వెంకటయ్య,మంచుప్పుల మాజీ ఎంపిటీసీ,గూగులోతు యాకుబ్ నాయక్,మంచుప్పుల మాజీ సర్పంచ్ బొమ్మగాని కొమురయ్య,మంచుప్పుల మాజీ ఉప సర్పంచ్లు గునిగంటి వాసు,బోలగాల శ్రీనివాస్,ఎఫ్ఎస్సి డైరెక్టర్ గూడ రాఘవులు,కమ్మగాని వెంకన్న గౌడ్,లకావత్ సురేష్ నాయక్,గుగులోత్ సంతోష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

